ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ మార్చి 16-వ తేదీ, ఆదివారము

జీవితం

రచన: ప్ర. మ.

ప్పుడో వచ్చాక!" అప్పుడే గుమ్మంలో కనుపెడుతూ అడిగింది పార్వతి. "ఏముండీ, కొనాయా? పండా?"

"పిండెకూడా కొనలేదు" ముఖం ముడుచుకున్నాడతను.

ఈ ఉద్యోగమైనా తప్పకుండా వుతుందని అసలు ఎంతో గానో ఆశించింది. కాని అతని సమాధానాన్ని బట్టిచూస్తే ఇదికూడా కావటే కనిపిస్తోంది. ఎంచేతంటే ఇంతకుముందు దా కా ఏ ఆఫీసర్ దగ్గిరికైనా ఇంటర్వ్యూకెళ్ళివస్తే అతను తర్వాత తెలియ చెస్తానని చెప్పినపంపటంవల్ల తన ఉద్యోగం ఇంకా పిండెగానే ఉందనేవాడుపర మేశ్వరరావు. కాని ఇప్పుడు అదికూడా కాదని చెప్పి నప్పుడు.....

అయినా అనుమానం తీర్చుకుందామనుకుంటూ మెచ్చుకుంటూ మె.

"ఏమన్నా జేమిటండీ, అసలు?"

"ఇవ్వనని ఖచ్చితంగా చెప్పాడు" పడక కుర్చీలో పడుకున్న పరమేశ్వరరావు పార్వతి ముఖంలోకి చూడలేక, దూరపు నేలమీదికి తిప్పి అన్నాడు.

"ఎంచేతట?" తాపీగా అడిగింది.

"ఇంకా కుర్రవాణ్ణేనట" -

"అంతే....."

"అటువంటి ఉద్యోగాలు చెయ్యటానికి పనికిరానుట"

"ఎంకో బి. ఎ. డిగ్రీ చాలదా?"

'కాదు, ఏధిక్యోగ్య ఏడులేదు'

'ఆజేమిటి?' ఆశ్చర్యమంతా ఆమే అయినట్టుగా అడిగింది.

"అసలు జరిగిందిన్నా చెప్తాను విను పార్వతీ" అంటూ ప్రారంభించాడు పరమేశ్వరరావు. ఆమె మూలనున్న చాపతెచ్చి నేలమీద పరుచుకుని కూచుంది.

"మా నేజరు రమ్మన్న టైముకి రెండు నిముషాలు ఆలస్యంగా వెళ్ళాను నేను. ఆయన నావంక ఎగాదిగా చూసి, "అదేమిటోయ్, ఇంత ఆలస్యమైందికో" అని ఈసడించాడు. "నువ్వు ఇంటర్వ్యూకి టైముకి రాలేనివాడివి ఇంక పనిలో ప్రవేశించిన తర్వాత సరైన టైముకి వస్తావనేమిటి? అని ప్రశ్నించాడు. "పాత స్నేహితుడు కనబడితే మాట్లాడటంవల్ల కొంచెం లేటయింది. ఇకముందు తప్పకుండా టైముకి వస్తానని" ఎంతగానో బ్రతిమాలాడాను. కాని ఆయన నసుగుతూ, చెయ్యనివాణ్ణి వీళ్ళు మనిషిగా "లాభం లేదోయ్ ఇందాక నే ఎవరో ముసలాయనకి మాటిచ్చాను. అయినా మీ కుర్రవాళ్ళకి ఇలాంటి ఉద్యోగాల మీద అంతశ్రద్ధా ఉండదు, చెయితిగ్గ సమర్థతా కనిపించదు" అని తేల్చి చెప్పాడు. పోనీ టి. ఎ. అయినా ఇవ్వమన్నాను. వీల్లేదన్నాడు."

'పోనీలేండి, ఎప్పటికయినా ఏదో ఒకటి గొరకక్కపోతుందా?' అతని ముఖంలోకి జాలిగా చూస్తూ ఓదార్పుగా అంది పార్వతి.

'అంతేలే' అని 'ఇప్పటి దాకా ఎక్కడికెళ్ళావు పార్వతీ?' అంటూ ప్రసంగం మార్చాడతను, మెల్లిగా.

'ఏమీ తోచకపోతే కాసేపు కాలక్షేపం చేసాద్దామని అలా కమలమ్మ గారింటిదాకా వెళ్ళొచ్చానండీ'

'ఏమేం ప్రశ్న లడిగిందేమిటావిడ నిన్ను?'

'ఏముంది మామూలేగా! కులాసాగా ఉంటున్నావా?' అనీ 'ఇవాళేం కూర చేశావూ?' అనీ ఇలాటివే.'

"అవిసరేలే యింకా ఏమీ అడగ లేదూ?"

"మీఆయన కేమైనా ఉద్యోగమైందా?' అనీ 'మంచి చీరదైనా కొనుక్కున్నావా?' అనీ అడిగలే?"

పార్వతి చిన్నగానవ్వింది.

మళ్ళీ పరమేశ్వరరావే అన్నాడు-

"ఆ కమలమ్మబోటి వాళ్ళ గుణాలలాంటివే పార్వతీ. ఎలాగైనా అవతలి వాళ్ళని అవమానం చేయాలని ప్రయత్నిస్తారు. అందరికంటె తాముగొప్ప వాళ్ళమనీ, తమంత తెలివి తేటలుకలిగిన వాళ్ళు మరిలేరనీ వాళ్ళభావన. అంతదాకా ఎందుకూ, ఈపూట నేను ఇంటర్వ్యూకెళ్ళి వస్తుండగా దారిలో "ఏమండీ, అన్నట్టు మీరేం ఉద్యోగం చేస్తున్నారూ?" అని నే నేమీ చెయ్యటం లేదని తెలిసినా తమకేమీ తెలియనట్లు నటించి, నన్ను కించపరుద్దామని కొంతిమందీ, "పాపం మీకింకా ఏమీ ఉద్యోగం దొరికినట్టులేదే!" అని తామెంతో విచారిస్తున్నట్లుగా వెక్కిరిస్తూ కొంతిమందీ, "మీరు ఉద్యోగమేమీ చేయదల్చుకోలేదా?" ఆర్కిడ మహాఉద్యోగాలు మనకోసం కాచుకూర్చున్నట్టూ, మనం అక్కర్లేదని కాళ్ళు ముడుచు కూర్చున్నట్టూ మరికొంతిమందీ, ఇలా ఏపదిమంది దాకానో అడిగారు. ఏఉద్యోగమూ చెయ్యనివాణ్ణి వీళ్ళు మనిషిగా దూషిస్తారు. వాణ్ణే వీధిలోతిరిగే కుక్కతో పోల్చి మామకుని ఆనందించటమంటే వీళ్ళకి మహాసరదా."

ఉద్రేకంలో ఉపన్యాసధోరణిలో పాడించిన అతని ప్రసంగానికి ఆగ్రహపడుతూ అంది పార్వతి—

"పోనిస్తురూ ఎవళ్ళేలా అనుకుంటే మనకేంకొని అన్నానికి లేకుండి పన్నెండవుతోంది?"

తేవలోకలిగిన ఉద్రేకానికి సిగ్గుపడుతూ మెల్లిగా, "వస్తున్నా పద" అన్నాడు పరమేశ్వరరావు.

* * *

"మళ్లీ ఆ పద్మావతజిల్లో ముందు వేసుకూర్చున్నారూ?"

"ఏం చెయ్యమంటావ్ మరి? ఏదో విధంగా డబ్బుసంపాదించాలిగా? పంటింట్లోనించి వస్తూ పార్వతి అడిగిన ప్రశ్నకు సమాధానంగా అన్నాడతను.

"జేనికండీ ఇది. అనవసరంగా దీని మీద రూపాయలకి రూపాయలు దండగ పెట్టటమేకానీ ఇంతవరకూ దమ్మిడీ అయినా ఆదాయంవుందీ?" విసుక్కుంటూ అందిఆమె.

"అదృష్టముంటే ఎందుకు రాకూడదు పార్వతీ?"

"ఖాస్తే 'అదృష్ట' మనీ రాకపోతే 'కర్మ' అనీ అనుకునికూర్చుంటే ఎలా గండీ?"

"కేవలం అదృష్టమనే కాదనుకో. అయినా మనం చెయ్యటానికేమీ ఉద్యోగం లేదుకదా? ఇది ముందు వేసుకూర్చుంటే కొంత కాలక్షేపమూ అవుతుంది. వాలుగుడబ్బులూ రాలవన్ను. ఏమంటావ్?"

"ఎవరికి రాలేదే? నువ్వకా లేకపోతే పజిల్ ఇచ్చినవాడికా?"

ఎదురు ప్రశ్న వేసిన పార్వతి ముఖంలో కొక్కసారి చూసి నవ్వి అన్నాడు. "చూడూ," ప్రపంచమొక 'ఇది' అన్నారు పెద్దలు అనిచ్చాడు. దీనికి 'నాటకం' సరిగా నూటికోటుంటదంటారా, లే-క-పో-తే-బూటకమూ? తప్పనిసరిగా, "ఆ పుస్తకం ఇలా ఇవ్వండి చూదాం" అంది పార్వతి.

పుస్తకం తీసుకొని ఆలోచనలో పడ్డది ఆమె. ప్రపంచమొక 'నాటకం' అన్నారు పెద్దలు. ఊహు ఇదంతా బాగున్నట్టు లేదు....ప్రపంచమొక 'బూటకం' అన్నారు పెద్దలు. ఊహు! ఇదీఅంత బాగాలేదు....

ఆమె అవస్థచూసి, "పోనీ అదితరవా తాలోచిద్దాంలే. పంథొమ్మిదినిలుపేమిచ్చాడో చూడు?" అన్నాడు పరమేశ్వరరావు.

ఆమె చూసి చదివింది—

ఒక పువ్వుపేరు.

"ఏమిటి?" పరధ్యాన్నంగా అడిగిన అతని ప్రశ్నకి సమాధానంగా కొంచెం గట్టిగా "ఒక పువ్వుపేరుట" అంది.

"దానికి కలిసొచ్చేటట్టు ఇంకేమన్నా నైనా ఇచ్చాజేమో చూడు." మళ్ళీ అడిగాడతను.

పార్వతి చూసింది.

"ఒకనక్షత్రంలో పంథొమ్మిది అంకె వేసి దానికింద మూడుగళ్ళు కాళీగా వొదిలేశాడు. అంతేకంటె దానితో కలిసే వీలేవు విడివాయేవీ లేవు."

"అసలది ఎన్నక్షత్రాలమాటో?"

"ఏమో? ఆ సంగతి అదిచ్చిన మహానుభావుడికే తెలియాలి. అయినా ఇంతకంటె ఏ ఇంగ్లీషు పజిలో వేసుకూడదూ?" కొంచెం విసుగ్గా అన్నది.

"ఎం?" అన్నట్టు చూశాడతను ఆ మెవంక.

"వాటిల్లో ఒక పువ్వనీ, ఒక పండనీ, ఒక కాయనీ ఇవ్వకుగా."

"కేవలం అదే ఇవ్వకపోయినా అటువంటిదే మరొక టెందుకివ్వదూ?"

"అందుకే అసలు పజిల్స్ వేయటం మంచిది కాదంటాను."

"మళ్ళీ మొదటి కొస్తున్నావ్" అన్నాడు.

పార్వతి మాట్లాడలేదు. కాసేపాగింతర్వాత అతనే అన్నాడు—

"ఇరవై రెండు అడ్డం ఏ మిచ్చాడో చూడూ?"

ఆమె విసుక్కొంటూ అన్నది—

"చూసేమిటుకు ఏం ప్రయోజనం. ఈ సారి 'ఒకనక్షత్రం' అంటాడు. ఇరవైఏడు నక్షత్రాల్లో జేనిపేరు రాసేటట్టు దీనికోసం ఇరవై ఏడు కూపన్లు పంపిస్తామా? ఒకవేళ పంపించినా వాటిల్లో ఏ ఒకటో రైటైనా ఆకూపనో పువ్వుపేరు తిప్పకూడదూ?"

"ఈ సోదికేంలే చూద్దూ?"

ఈ మాటవిని పార్వతి మొహం కొంచెం చిన్నబుచ్చుకుంది.

"మీకిదంతా సోదిగానే కనిపిస్తుందిలెండి." అని ఆ పుస్తకం చూసి చదివి నవ్వుతూ అంది.

"చిన్నపిల్లల కిదంటే యెంతో ఇష్టంట."

వెంటనే ఆలోచిస్తున్నట్టు అన్నాడతను—

"ఆట, పాట, మాట. ఈ మూడింటిలో ఏదిరైటూ."

"మూడూ రైటే" అంది ఆమె నవ్వుతూ.

"ఆటే రైటేమో" అన్నాడతను అర్థస్వగతంగా.

"హాపెందుకొచ్చాకూడదూ, మూడెందుకు కాకూడదూ" ఇక్కిరిస్తున్నట్టంది పార్వతి.

"కాదులే ఆటకే యెక్కువ 'ఇది' వుంది."

"ఆటకెంత ఉందో పాటకీ అంతే వుంది." మొండిగా అంది ఆమె.

* * *

"పరమేశ్వరరావుగారూ?"

"ఎవరు?"

"టెలిగ్రాంసర్."

"టెల్ గ్రామా?" నమ్మలేనట్టుగా అన్నాడు, "ఏదీ?" తీసుకుని, చదువుకుని, గట్టిగా అరిచాడతను. ఫస్టు ప్రైజ్...ఆల్ కరెక్టు...ఫర్టీథౌజండ్.

"నిజంగా?" లోపల్నించి వస్తూ ఆశ్చర్యంగా అడిగిన పార్వతిని చూస్తూ, "నిజంపాయా, మన అదృష్టం పండింది" అన్నాడు పరమేశ్వరరావు.

బజారులో పరధ్యానంగా నడుస్తున్న పరమేశ్వరరావు, 'బాబూ' అన్న పిలుపుకి ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూశాడు. ఇంతలో పిలిచిబాయన 'నమస్కారాలండి' అన్నాడు. పరమేశ్వరరావు ఆమనిషివంక 'ఎవరు?' అన్నట్టుచూసి ప్రతి నమస్కారం చేశాడు.

ఆ కొత్తాయన చేతులు నలుపుకుంటూ, "నేనండి...మొన్న మీరు ఇంటర్వ్యూకి..." అని వాక్యం సగంలో ఆపేసి, నసిగాడు.

పరమేశ్వరరావు ఏదో జ్ఞాపకం వచ్చినట్టు, ఓహో, మా నేజరుగారా?" అని చేయిచాచాడు.

"ఏముండీ, మా నేజరుగారూ, కులాసాగా ఉంటున్నారా?"

"ఏదో మీ దయవల్ల..."

"బిజినెస్ బాగా సాగుతోందా?"

అప్పటివరకు నవ్వుతూ కళకళలాడిన మా నేజరు ముఖం అకస్మాత్తుగా నల్లబడ్డది విచారంగా అన్నాడాయన-

"ఇంకేం బిజినెస్సండీ."

"ఏం అలా అంటున్నారు?" ఆదుర్దాగా అడిగాడు పరమేశ్వరరావు.

మా నేజరు నోట్లోనించి మాటలు రాలేక రాలేక వస్తున్నట్టున్నాయ్. ఏడుపు వచ్చేంత ముఖంతో అన్నాడాయన-

"దివాలాతీసింది కొదండీ బాబూ దాంతో నానోటికూడుగూడా పడిపోయిందండీ..."

పరమేశ్వరరావు ఆశ్చర్యంగా అడిగాడు.

"దివాలా తీసిందా, ఏం ఎంచేతా?"

"డబ్బులేదు బాబూ, ప్రొప్రయిటరుగారికి ఊరిదిండా అప్పులు..."

"అలాగా పాపం"

కొనీపు నిశ్శబ్దంగా గడిచింతర్వాత మా నేజరు ఏదో అడిగాలని ఉద్దేశించి మెల్లిగా పిలిచాడు.

"బాబూ?"

"ఏముండీ?"

"ఇమరికి మధ్యఏదో పజిల్లో..."

పరమేశ్వరరావు నవ్వుతూ, "అప్పటేగదా కొంకిందిబార్తే?" అన్నాడు.

"వలుగురూ అనుకొంటుంటే విన్నాను."

"పచ్చిన మాట వాస్తవమే కాని, దాంతో ఏంచెయ్యాలో తోచకుండా ఉందండీ?"

మా నేజరు వంటవేపుచూస్తూ అనుకున్నాడు.

"దీనికింతే ఆలోచనెందుకండీ, ఫస్టులాపయిన బిజినెస్ పెట్టేద్దాం. మా నేజ్ మెంటంతా నాకొదిలేయండి. పరిగ్గా రెండు నెలల్లో పెట్టిన డబ్బుకు నాలుగురెట్లు లాభం చేకూర్చే బాధ్యతనాది. ఏంకో ఏమంటారు. అసలిందు కోసమే మిమ్మల్ని..."

"అలాగే చూదాంలెండి" పరమేశ్వరరావు తాపీగా ఉన్నాడు.

"మాదాయుంటే కొదు. తిప్పకుండా పజిల్లోనా! ఇందాక మనం చూసిన పజిల్ వేసే మీరు ముప్పయి వేలు గడించింది. భలేకలండీ."

పోనుమక్కేక వినపడకపోతే ఆమె నేంచేసేవాళ్లో పరమేశ్వరరావు!

"ఏమోయ్, ఏదైనా మనియార్డరుందా?"

"లేదండి, ఓ కవరుంది."

"ఏదీ, ఇలా తేలే?"

"పావలా ఇవ్వండి."

పరమేశ్వరరావు ఆశ్చర్యపోయాడు.

"ఎందుకూ?"

"నాట్ పేయిడ్, సర్."

"నాన్సెన్స్, నాట్ పేయిడ్." రావు కోపంగా అరిచాడు, "తిప్పికొట్టు. వొదులుతుంది వెధవకి."

వెనకనించి పార్వతి మెల్లిగా అంది.

"తీసుకుని ఒకసారి చూడు, ఏ ఆఫీసర్ దగ్గిర్నించైనా ఆర్డరొచ్చిందేమో."

పరమేశ్వరం వెంటనే మెత్తపడ్డాడు.

"సరే ఇలాఇవ్వు" అని అతని దగ్గిర్నించి కవరు తీసుకొన్నాడు. కాసేపాగింతర్వాత పార్వతి ఆతృతగా అడిగింది. "ఎవరి దగ్గిర్నించండీ?"

పరమేశ్వరరావు నోట్లో నాలుక లేనట్టూ, ఒంట్లో ఓపిక లేనట్టూ మెల్లిగా అన్నాడు, "శెట్టిగాడి దగ్గిర్నించి."

పార్వతి ఆదిరిపడ్డది. కొంచెంసేపాగి, "ఏమని రాశాడూ?" అనడిగింది.

వారం రోజుల్లో ఐదొందలూ తీర్చకపోతే కోర్టులో కేసు పెడతాట్ట." పరమేశ్వరరావు ప్రాణం లేనట్టుగా అన్నాడు.

ఆమె అతనివంక జాలిగాచూసింది.

"అవును పార్వతీ దీనికోసం నేడా కూడా ఖర్చెందుకుని 'నాట్ పయిడ్' పంపించాడు." మళ్లీ కొనేసాగి అన్నాడతను "నిరుద్యోగి బతుకంతా ఇంతే పార్వతీ."